సూరి భగవంతం గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శు భాభివందనాలు మరియు ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 14 అక్టోబర్ 1909 రోజున మరణము, 6 ఫిబ్రవరి 1989 రోజున ప్రముఖ శాస్త్రవేత్త దేశ రక్షణకు సంబంధించిన పరిశోధనలో ఆధ్యుడు జననము 14 అక్టోబర్ 1909 ఆగిరిపల్లి ఏలూరు జిల్లా మరణము, 6 ఫిబ్రవరి 1989 వయసు 79 సంవత్సరములు పౌరసత్వం భారతీయుడు రంగములు భౌతికశాస్త్రం చదువుకున్న సంస్థలు మద్రాస్ విశ్వవిద్యాలయం ప్రసిద్ధి దేశ రక్షణ పరిశోధనలు ప్రభావితం చేసినవారు సివి రామన్ బాల్యం విద్యాభ్యాసం ఈయన ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలో 14 అక్టోబర్ 1909 రోజున జన్మించినాడు ప్రాథమిక విద్యాభ్యాసం అనంతరం హైదరాబాద్ నిజాం కళాశాలలో డిగ్రీ బీఎస్సీ చదువు పూర్తిచేసి మద్రాస్ యూనివర్సిటీ నుండి బిఎస్సి భౌతిక శాస్త్రం డిగ్రీ ప్రథమ శ్రేణిలో 13 అయ్యాడు ఈ సందర్భంగా అనేక పథకాలను అందుకున్న విద్యార్థిగా కలకత్తాలో సర్వ సివి రామన్ దగ్గర రీసెర్చ్ స్కాలర్గా చేరాడు ఈయన తన మేతో సంపత్తితో శాస్త్రీయ దృకృథంతో ఆలోచన సరళితో ప్రయోగ శీలతతో సివి రామన్ అభిమానాన్ని చురగొని ప్రియ శిష్యుడు అయ్యాడు అక్కడే మద్రాసు విశ్వవిద్యాలయం నుండి ఎంఎస్సీ పట్టాను సంపాదించినాడు ఉద్యోగం 1932లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో అధ్యాపకుడిగా చేరినాడు 1938 లో ప్రొఫెసర్ గా పదోన్నతి పొందినాడు బోధన విధానంలో వీరి చాలా సులభ శైలి స్పష్టమైన వ్యక్తి కరణ విశేషమైన ఆలోచన ఖచ్చితమైన అనువర్తన సమగ్రమైన దృష్టి అద్భుతమైన ప్రతిభ లన్ని కలిపిన వీరి బోధన విధానాన్ని ఇతర శాఖల అధ్యాపకులు కూడా నేర్చుకునే వారని చెబుతారు తన 28 వేటనే ఇంతటి ఉన్నత పదవిని అదృష్టంచడం విశేషం దీనికి కొద్దిగా కాలం ముందే యూనివర్సిటీ ఈయనకు డిఇఎన్ఏ హానరీస్ కోర్స్ డిగ్రీ ప్రధానం చేసింది ఈయన 1948 వరకు ఈ పదవిలోనే ఉన్నారు మీరు 1941లో కళాశాల ప్రిన్సిపాల్ గా పదవి బాధ్యతలు స్వీకరించినారు స్వాతంత్ర ఉద్యమం సమయంలో తన పరిపాలన కౌశలం చూపి కళాశాలలో విజయవంతంగా నడిపినాడు 1948 నుండి 1949 మధ్య లండన్ లోని భారత రాయబారి వీకే కృష్ణ మీనన్ కార్యాలయంలో వైద్య విజ్ఞాన సలహాదారుగా పనిచేసినడు వీరు చాలా ఐరోపా దేశాల్లో పర్యటించి వివిధ విజ్ఞాన విషయాల మీద ప్రసంగాలు చేసినారు 1949లో స్వదేశం తిరిగి వచ్చి హైదరాబాద్లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భౌతిక శాఖ అధిపతిగా పదవి బాధ్యతలు స్వీకరించినారు వీరి కాలంలో పరిశోధన వైపు దృష్టి కేంద్రీకరించి 12 మంది డాక్టర్లను తయారు చేసినారు తర్వాత 1952లో విశ్వవిద్యాలయ ఉపకులపతిగా పదవిని చేపట్టినాడు వీరు 1957లో బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టినారు ఇక్కడ పనిచేస్తుండగా కృష్ణ మీనన్ ఒత్తడి మీద 1961లో రక్షణ శాఖ పరిశోధన సంస్థకు అధిపతిగాను తనకు వైజ్ఞానిక సలహాదారులను చేరినాడు 1962 చైనా భారత్ యుద్ధం తర్వాత వైభీ చవాన్ రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు ఇతడు డిఫెన్స్ రీచార్జ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ డిఆర్డిఓ అధిపతిగా చేరి ఎంతో ప్రగతి సాధించినాడు భారతదేశం అంతా 20 కి పైగా ప్రయోగశాలను ప్రారంభించి యుద్ధ రంగానికి అవసరమైన క్షిపణులు విమానాలు ట్యాంకులు రాడారు ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలైనవి అనేక విషయాలలో విజయం సాధించినాడు 969 లో పదవి విరమణ చేసినాడు వీరు 300కు పైగా పరిశోధన వ్యాసాలు ప్రచురించినాడు ఇవి కాక గ్రూప్ థియరీ రామన్ ఎఫెక్ట్స్ క్రిస్టల్ సిమెట్రీ అండ్ ఫిజికల్ ప్రాపర్టీస్ అనే మూడు గ్రంథాలను రచించినాడు రక్షణ శాఖలో అద్వితీయ సేవలు 961 జూలైలో కేంద్ర ప్రభుత్వ సర్వీస్ లో ప్రవేశించిన ప్రొఫెసర్ భగవంతం రక్షణ మంత్రికి సైంటిఫిక్ అడ్వైజర్ గా నియమితులైనప్పటికీ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ బిఆర్డిఓ కు డైరెక్టర్ జనరల్ గా కూడా వివరించారు భూతలం మీద సముద్ర జలాల మీద గాలిలో దేశ పోరాట శక్తులను అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో బలోపేతం చేయడానికి డిఆర్డిఓ ని ఒక సమర్థవంతమైన పనిముట్టుగా రూపొందించినాడు శక్తివంతమైన ఆయుధంగా మలిచినాడు డిఆర్డిఓకు నేతృత్వం వహించిన తొమ్మిది సంవత్సరాల వ్యవధిలో మిసైల్స్ ఎయిర్ క్రాఫ్ట్ ఏరో ఇంజన్ కొమ్బర్ట్ వెహికల్స్ ట్యాంకులు మొదలైనవి ఎలక్ట్రానిక్ వార్ ఫియర్ సిస్టమ్స్ అండ్ వాటర్ వెపన్స్ మొదలగునవి వాటిని అభివృద్ధి చేయడానికి స్థాపించినాడు ఆధునిక యుద్ధ తంత్ర సాంకేతిక నైపుణ్య రంగంలో ఉన్న ఉద్యోగులకు శిక్షణ ఇప్పించినాడు వారికి అవసరమైన సౌకర్యాలను కల్పించినాడు విశాఖపట్నం నుంచి లేరు తేజ్పూర్ల కొరకు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో లేబరేటరీలను శ్రేణిని మేలుకొలిపినారు డిఆర్డిఓ ను పటిష్ట పరచడంలో అయిన చేసిన కృషికి తార్కారణంగా తమ వంటి సమర్థులను రూపొందించడమే ఈయన స్థానంలో డాక్టర్ బి.ఎస్ అరుణాచలం ప్రవేశించిన తర్వాత ఆయన పదవీకాలంలోనే ఆర్గనైజేషన్ బ్రహ్మాండమైన ఎదుగుదలను సాధించింది అనేకనేక లేబడేటను సుశిక్తులను రూపొందించారు రక్షణ శాఖ పరిశోధనలో అనేకమంది శాస్త్రవేత్తలకు ప్రవేశం కల్పించి వారి మేధస్సుకు పదును పెట్టినాడు రక్షణ శాఖ సలహాదారు దేశ రక్షణ శాఖకు అద్వితీయమైన సేవలు అందిస్తూనే మరో పక్క ఆహ్వాని పోకూడదని గమనిస్తూనే ఉన్నారు ఒకసారి నోబెల్ బహుమతి గ్రహీత భారత మిత్రుడు ప్రొఫెసర్ పిఎంఎస్ బ్లాక్ కేట్ ప్రధాని ఎవరుకు ఒక సలహా ఇచ్చాడు దేశ రక్షణ శాఖ అభివృద్ధి చెందడానికి దేశీయ ఉత్పత్తుల రూపకల్పనను మినహాయించి ప్రత్యామ్నాయంగా దిగుమతులు చేసుకోవలసిందిగా రాడార్స్ మిసైల్స్ యుద్ధ ట్యాంకుల కోసం దిగుమతుల మీద ఆధారపడడం ఉత్తమమై సలహా ఇచ్చినాడు ఈ సలహాలు పూర్తిగా నిర్లక్ష్య పరిచేలా చేసిన ప్రొఫెసర్ భగవంతం మన దేశం సర్వదా కృతజ్ఞతగా ఉండాలి కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖకు శాస్త్ర సలహాదారునిగా విశేష కృషిచేసి జాతీయ భావాలకు పరిపుష్టి కల్పించి అఖండ పేరు ప్రఖ్యాతలు సాధించినాడు చివరి రోజులలో సివి రామన్ హనుమంగ శిష్యునిగా దేశ రక్షణ శాఖను బలోపేతం చేసిన దేశభక్తునిగా పేరుపొందిన ప్రొఫెసర్ భగవంతం తన 80 వయస్సులో, 6 ఫిబ్రవరి 1989 రోజున మరణించినారు ఆయన ఆయన శత జన్మదిన వేడుకలకు ఉస్మానియా విశ్వవిద్యాలయం 2009లో జరిపినారు ఆయన కుమారుడు సూర్య బాలకృష్ణ కూడా ప్రత్యర్థ భౌతిక శాస్త్రవేత్త ఈరోజు సూరి భగవంతం గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర

మహాన్ న్యూస్

## కొల్లూరు పోలీస్ స్టేషన్, సైబరాబాద్

**హాష్ ఆయిల్ అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్**



**మహాన్ న్యూస్ చీఫ్ ఎడిటర్ సుజాత** తేదీ. 15-10-26 హైదరాబాద్.తెలంగాణా కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్-2 సర్కిల్, తెల్లాపూర్ సమీపంలోని న్యూ సర్వీస్ రోడ్ వద్ద హాష్ ఆయిల్ విక్రయానికి ప్రయత్నిస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను రబి పాంగి (రబీ పాంగి), వయస్సు 29 సంవత్సరాలు, నివాసం: బడపదర్, కల్వదర్, మల్కన్‌గిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం. ఖేమా మిర్గన్ (ఖేమ్కా మోర్గాన్), వయస్సు 41 సంవత్సరాలు, నివాసం: ఖార్కి గ్రామం, దెంగాగూడ, కొడింగ మండలం, నబరంగ్‌పూర్ జిల్లా, ఒడిశా రాష్ట్రం, కొల్లూరు పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి విక్రయించడానికి తీసుకువచ్చిన 1 కిలో హాష్ ఆయిల్, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో ఒడిశా రాష్ట్రానికి చెందిన మరో వ్యక్తి వద్ద నుంచి హాష్ ఆయిల్ కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో కూలీలకు విక్రయించడానికి తీసుకువచ్చినట్లు వెల్లడైంది. ఈ ఘటనపై కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో న్ డి పి ఎస్ ఆక్ట్ , 5లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. ప్రజలకు విజ్ఞప్తి: మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాల గురించి సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయండి. మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసులకు సహకరించండి.

## అమరవేణి నర్సా గౌడ్ కుటుంబాన్ని పరామమార్శించినారు



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ : 14-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. మాజీ మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకులు చంద్రన్న ప్రజా సంఘాల నాయకులు ఈరోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని వెంకటాపూర్ కాలనీలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన అమరవేణి సిద్ధార్థ బహుజన్ గౌడ్ గారిది నెల మాసికం ఈరోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ నాయకులు పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న ఆదివాసి ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గంట సత్యం టి ఏ కె ఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బంటు శ్రీనివాస్ ప్రజాసంఘాల నాయకులు పెద్ది రాజన్న ఇంజనీర్ పోచన్న తోటరాజు లింగు ,నర్సయ్య ఏ రాజేశ్వర్ వివిధ ప్రజాసంఘాల గౌడ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. సిద్ధార్థ బహుజన్ గౌడ్ తల్లి తండ్రులను అమరవేణి నర్సాగౌడ్ నిర్మల మరియు కుటుంబ సభ్యులను పరమార్శించి ధైర్యంగా ఉండాలని కోరారు.

## కుబీర్ మండలంలోని వివిధ కాలనీలలో శ్రీ చండీ దేవి స్వరూపంలో ప్రత్యేక పూజలందుకున్న దుర్గామాత.



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక. తేది: 14-10-2026.** కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని వివిధ కాలనీలలో( భట్టి గల్లి, శ్రీ రామ్ కాలనీ, బోయవాడ ,పాత బస్టాండ్) శ్రీ మహా చండీ దేవి రూపంలో ఘనంగా పూజలందుకున్న దుర్గామాత. ముందుగా భక్తులు అమ్మవారి యొక్క మండపాలను వివిధ రకాలుగా సర్వాంగ సుందరంగా అలంకరించి, భక్తి శ్రద్ధలతో,నియమ నిబంధనలతో పూజా రుల మధ్య ధూపదీప నైవేద్యాలతో పూజించి ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ,కోరిన కోర్కెలు తీర్చి , వర్షాలు సమృద్ధిగా కురిసి గ్రామంలో వ్యవసాయ పంటలు బాగా పండాలని రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కలగాలని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా కాలనీ వాసులు, పిల్లలు, మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ( వీబీ- జీ రామ్ జీ) పథకం కింద కూలీలకు 125 రోజుల పాటు పని కల్పించాలి..



**జిల్లా కలెక్టర్. మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక. తేది:14-10-2026. నిర్మల్.** ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో వ్యవసాయం,ఇతర అంశాల్లో ఉపాధి అవకాశాలు తగ్గే అవకాశం ఉన్నందున జాబ్ కార్డులు కలిగి ఉన్న ప్రతీకూలీ లందలరికీ వీబీ- జీ రామ్ జీ పథకం కింద 125 రోజులు పని కల్పించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.ఉపాధి కల్పన ద్వారా నిరుపేదలకు ఆర్థికంగా తోడ్పాటు అందించి అందుకోవచ్చని అన్నారు.ఈ పథకం కింద 375 రకాల పనులు చేసుకోవచ్చని జిల్లాలో అవకాశం ఉన్న పనులు చేపట్టాలని సూచించి, కూలీలు పనికి వెళ్లేలా ప్రోత్సహించాలని, కూలీలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తానూర్ జూనియర్ కళాశాల భవన నిర్మాణం, గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి ఎమ్మెల్యే వినతి



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ :13-10-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. హైదరాబాద్‌లోని నాంపల్లి ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ శ్రీమతి అభిలాష అభినవ్ గారిని ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ గారు కలిసి వినతిపత్రం అందజేశారు. ముధోల్ నియోజకవర్గంలోని తానూర్ జునియర్ కళాశాలకు నూతన భవనాన్ని మంజూరు చేయడంతో పాటు, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గెస్ట్ ఫ్యాకల్టీని త్వరితగతిన నియమించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆధునిక సౌకర్యాలతో కూడిన కళాశాల భవనాన్ని మంజూరు చేసి, గెస్ట్ ఫ్యాకల్టీ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. డైరెక్టర్ గారు సానుకూలంగా స్పందించి త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారితో పాటు మాజీ ఎంపీటీసీ పట్టేపూర్ సతీష్ రెడ్డి గారు పాల్గొన్నారు.

## రోటిగూడ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ : 14-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. అధికారులకు బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సూచన నిర్మల్/మంచిర్యాల మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని రోటిగూడ గ్రామ సమీపంలో బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి, పూర్తి చేయాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో గ్రామ సమీపంలోని వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయి గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటూ గ్రామస్థులు చేసిన విజ్ఞప్తి మేరకు గత ఏడాది హామ్స్ నిధుల నుంచి రూ.3 కోట్లను బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేసి, టెండర్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు. అయితే, నేటికీ నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో గ్రామస్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు, ఖానాపూర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జి రితేష్ రాథోడ్, జన్నారం మండల బీజేపీ నాయకుడు కొంతం శంకరయ్యతో కలిసి సోమవారం బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిని కలిసి బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంపై వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంబంధిత శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఈఎన్‌సీ)తో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. దీనిపై స్పందించిన అధికారులు అతి త్వరలోనే బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు రోటిగూడ గ్రామస్థులకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది.

## మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి చొరవతో ఎస్సారెస్పీ కాలువకు 810 క్యూసెక్కుల నీటి విడుదల



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ : 14-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో అధికారులతో చర్చ రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మాజీ మంత్రి శ్రీ అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈరోజు జిల్లా కలెక్టర్ గారితో పాటు ఎస్సారెస్పీ ( ఎస్ ఆర్ ఎస్ పి) చీఫ్ ఇంజనీర్ ( సి ఈ) గారితో మాట్లాడి, ఎస్సారెస్పీ కాలువకు 810 క్యూసెక్కుల నీటిని విడుదల చేయించారు. కాలువ పరిధిలోని ప్రతి రైతుకు, ముఖ్యంగా చివరి ఆయకట్టు వరకు ఉన్న రైతులకు సైతం సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మాజీ మంత్రి గారు సీఈ అధికారిని కోరారు. కాలువ చివరి ప్రాంతాల్లోని రైతులకు నీరు అందకపోతే పంటల సాగులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, అలాంటి పరిస్థితులు తలెత్తకుండా నీటి సరఫరాను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు సాగునీరు అందించడం వ్యవసాయ రంగానికి ఎంతో కీలకమని, ప్రతి ఎకరాకు నీరు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాలువ ప్రారంభ ప్రాంతాల నుంచి చివరి ఆయకట్టు వరకు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందాలనే ఉద్దేశంతో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు అధికారులతో మాట్లాడి 810 క్యూసెక్కుల నీటి విడుదలకు చొరవ తీసుకున్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా స్పందిస్తున్నారు.

## సంగారెడ్డి అభివృద్ధికి మరో ముందడుగు

**31, 11వ వార్డుల్లో రూ.80 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం**



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 14** సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 31వ, 11వ వార్డుల్లో సుమారు రూ.80 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ ప్రారంభించారు. ముఖ్య అతిథి నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, సంగారెడ్డి పట్టణంలోని అన్ని వార్డులు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాయని అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రజల అవసరాలను గుర్తించి పనిచేస్తున్న మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్‌తో పాటు పాలకవర్గాన్ని అభినందించారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ మాట్లాడుతూ, సంగారెడ్డి పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సతీశ్ రెడ్డి, దశరథ్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, తులసిరామ్, శ్రీశైలం, అన్వర్, రామచందర్ గౌడ్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోజు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.




**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ :14** ఈ సమావేశనికి జిల్లా అధ్యక్షులు పంబల దుర్గాప్రసాద్ గారు అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ కోఆర్డినేటర్ ఎస్ వరుణ్ కుమార్ సార్, రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్ గారు,మీడియా కోఆర్డినేటర్ యాదయ్య గారు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ గార్లు విచ్చేసి అంబేద్కర్ ఆలోచన విధానంలో సంఘ సభ్యులు పనిచేయాలని, అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం స్థాపించి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా గ్రామ గ్రామాన సర్వోత్సవాలు నిర్వహించాలని, సభ్యత్వ నమోదు మరియు నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వాలు చట్టాల విషయంలో నిధుల విషయంలో ప్రజలకు ప్రయోజనాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వాటిపై పోరాటలు చేపట్టాలని పిలుపునియడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సంచుల జిల్లా ఉపాధ్యక్షులు భీమ్సేన, ప్రభాకర్ కార్యదర్శులు కొనుంటి మంజుల, అనుముల తుకారాం, గోపాల్ నాయక్, సున్నాయిల పవన్, కుమార్, నవీన్, బాలు, తదితరులు పాల్గొన్నారు

## పట్టబద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి సామా రామ్మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి. కాంగ్రెస్ పార్టీ పిలుపు.



**మహాను న్యూస్ అక్టోబర్ 14 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్:-- షాపు నగర్ లోని మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో వారి నివాసములో హైదరాబాద్-- రంగారెడ్డి, మహబూబ్ నగర్, పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికల సన్నాహక సమావేశం తో పాటు ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ఎం ఎల్ సి అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డికి మద్దతుగా నాయకులు , కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ ఆరవ తేదీ ఓటర్ నమోదు చివరి తేదీ కావడంతో నియోజకవర్గంలోని 24 డివిజన్లో అర్హులైన పట్టబద్రులు అంతా తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరము సామ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఒక యువకుడి నైనా తనకు అభ్యర్థిగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానికి కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో సుమారు 30 వేల పట్టభద్రుల ఓట్లు ఉన్నట్లు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన విజయానికి కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మేడ్చల్-- మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు యువజన కాంగ్రెస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పట్టభద్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

# సౌదీలో దాడులు వెంటనే ఆపాలి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో సౌదీ అరేబియాలో పౌర మౌలిక సదుపాయాలు, విమానాశ్రయాలు, చమురు క్షేత్రాలను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న దాడులను భారతదేశం ఖండించింది. ఈ దాడులు తక్షణమే నిలిపివేయాలని, ఎంత మాత్రం పౌర మౌలిక సదుపాయాలపై దాడులు ఆమోదయోగ్యం కాదని ఈ మేరకు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (వీజూూ) స్పష్టం చేసింది. సౌదీలోని భారత పౌరుల కోసం అక్కడి భారత రాయబార కార్యాలయం (ఎంబసీ) ప్రత్యేక అడ్వైజరీ జారీ చేసింది. పౌరులు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, స్థానిక అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేసింది. ఇదే సమయంలో విదేశాల్లోని భారత పౌరుల సంక్షేమం, భద్రత తమ ప్రథమ ప్రాధాన్యం అని ఎంఈఏ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో జైస్వాల్- పలు కీలక అంశాలపై భారత వైఖరిని వెల్లడించారు.

సౌదీ అరేబియాలో జరుగుతున్న దాడుల పట్ల విచారం వ్యక్తం చేసిన భారత్- సౌదీ ప్రజలు, ప్రభుత్వానికి సంఘీభావం తెలుపుతోందని జైస్వాల్ పేర్కొన్నారు. ఆ దేశ సార్వభౌమత్వం, సమగ్రతను కాపాడుకునే ప్రయత్నాలకు భారత్ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఆ ప్రాంతంలో త్వరలోనే శాంతి చర్చలు జరిగి, సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక రియాద్‌లోని కింగ్ ఖాలిద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై అక్టోబర్ 10న జరిగిన దాడిలో మొత్తం ఒక భారతీయుడు సహా మొత్తం 13 మంది మరణించగా, మరో 10 మంది భారతీయులు గాయపడ్డారు. మృతుడి కుటుంబ సభ్యుల మేరకు సౌదీలోనే అంత్యక్రియలు నిర్వహించారు. యెమెన్‌లోని ఇరాన్ మద్దతు ఉన్న హూతీ తిరుగుబాటుదారులు కొద్ది రోజులుగా సౌదీపై వరుస దాడులకు పాల్పడుతున్న క్రమంలో ఈ ఘటన జరిగింది. గాయపడిన భారతీయుల్లో పలువురు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.



### భారతీయులకు ఎంబసీ కీలక మార్గదర్శకాలు

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా దాడులు జరుగుతున్నందున అక్కడి భారతీయులకు, భారత రాయబార కార్యాలయం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. భారతీయులు అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, స్థానిక అధికారుల సూచనల్ని కచ్చితంగా పాటించాలని పేర్కొంది. జరుగుతున్న పరిణామాలకు సంబంధించి వీడియోలు, వార్తల్ని ధ్రువీకరించకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేయొద్దని స్పష్టం చేసింది. భారతీయులకు సహాయం చేసేందుకు ఎంబసీ 24 గంటల కంట్రోల్ రూంను ఏర్పాటు చేసింది. అత్యవసర పరిస్థితుల్లో ం966- 536216082 (వాట్సాప్) నంబర్‌కు సందేశాలు పంపొచ్చు. ఇంకా 8002471234 నంబరు ద్వారా అధికారుల్ని సంప్రదించొచ్చు. మరోవైపు గల్ఫ్, హర్మూజ్ జలసంధి ప్రాంతాల్లో వాణిజ్య నౌకలపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. ఈ క్రమంలో భారత జాతీయ భద్రతా సలహాదారు (చీూూ) అజిత్ డోభాల్ అక్టోబర్ 12న ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ మొహ్‌సేన్ రెజాయితో ఫోన్‌లో మాట్లాడినట్లు రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. సముద్ర మార్గాల్లో భారత నావికులు, చమురు ట్యాంకర్ల భద్రతపై ఇరువురు చర్చించినట్లు తెలిపారు. ఇటీవల వారం వ్యవధిలోనే భారతీయ సిబ్బంది ఉన్న 3 వాణిజ్య నౌకలపై వరుస దాడి ఘటనలు సముద్ర భద్రతపై ఆందోళనలు పెంచాయి.

### దిల్లీలో దీ×మీూజుజ హోం మంత్రుల భేటీ- బంగ్లాదేశ్ హాజరు

ఇక కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన న్యూదిల్లీలో తొలి బిమ్‌స్టెక్ (దీ×మీూజుజ) హోం మంత్రుల భేటీ జరిగినట్లు జైస్వాల్ తెలిపారు. ఇందులో బంగ్లాదేశ్‌తో సహా అన్ని సభ్యదేశాలు పాల్గొన్నాయని వెల్లడించారు. ఇందులో ఉగ్రవాద నిర్మూలన, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై చర్యలు, మనీలాండరింగ్ నియంత్రణలో సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని పునరుద్ఘాటిస్తూ 'దిల్లీ డిక్లరేషన్'ను ఆమోదించారని ఎంఈఏ అధికార ప్రతినిధి వివరించారు. కొంతకాలంగా భారత్- బంగ్లాదేశ్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, దిల్లీలో నిర్వహించిన ఈ సమావేశంలో బంగ్లాదేశ్ పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. దిల్లీ నిరసనలపై ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం (ూఞజ=) చేసిన వ్యాఖ్యలను కూడా భారత్ తీవ్రంగా తప్పుబట్టింది. ఇది భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేనని, ఆ వ్యాఖ్యలు అనుచితమని తోసిపుచ్చింది. ప్రపంచంలో ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న అణచివేతలపై స్పందించని ఓహెచ్‌సీహెచ్‌ఆర్ వైఖరి ఏకపక్షంగా ఉందని భారత్ వైఖరిని వెల్లడించారు జైస్వాల్.

## చైనాతో సంబంధాలు సాధారణ స్థితికి రావాలంటే

# వాస్తవాధీన రేఖ స్థిరంగా ఉండాలి

భారత్- చైనా మధ్య సంబంధాలు సాధారణ స్థితికి రావాలంటే 'వాస్తవాధీన రేఖ' వెంబడి పరిస్థితి స్థిరంగా ఉండాలని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. సరిహద్దుల్లో ఎటువంటి అశాంతి చెలరేగినా దానికి పర్యవసానాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణ సరిహద్దు వద్ద శాంతితోనే ముడిపడి ఉన్నాయని అభిప్రాయపడ్డారు. దిల్లీలో జరిగిన 'బ్లూమ్‌బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్'లో ప్రసంగిస్తూ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

"చైనాకు మేము చెప్పే విషయం ఒకటే 'మీరు ఇరు దేశాల మధ్య సాధారణ సంబంధాలను కోరుకున్నా, మిగిలిన సంబంధాలు ముందుకు సాగాలన్నా సరిహద్దు స్థిరంగా ఉండాలి. సరిహద్దు ప్రాంతాల్లో శాంతి అనేది చాలా స్పష్టమైన, సహజమైన విషయం'" అని ఆయన అన్నారు. 2024 నుంచి ూూజ వెంబడి పరిస్థితి చాలా వరకు అదుపులోకి వచ్చిందని, ఫలితంగా సంబంధాలు సాధారణ స్థితి వైపు పయనిస్తున్నాయని జైశంకర్ పేర్కొన్నారు. తూర్పు లద్దాఖ్‌లో నాలుగన్నర ఏళ్లకు పైగా కొనసాగిన సైనిక ప్రతిష్టంభన కారణంగా దెబ్బతిన్న సంబంధాలను సరిదిద్దడానికి గత కొన్ని నెలలుగా ఇరుపక్షాలు చర్యలు చేపట్టాయి. చివరకు ఇరు దేశాల మధ్య పలు దఫాల చర్చల అనంతరం ప్రతిష్టంభన 2024 చివరలో ముగిసింది. ఈ క్రమంలోనే సరిహద్దు సమస్యపై ఏదైనా 'ప్రారంభ దశ ఒప్పందం' కుదిరితే దేశంలో మరిన్ని చైనా పెట్టుబడులను భారత్ అనుమతిస్తుందా అన్న ప్రశ్నకు సమాధానంగా, వివిధ



అవకాశాలను పరిశీలిస్తున్నామని జైశంకర్ స్థూలంగా చెప్పారు. "మేము ఇప్పుడు ఆ అవకాశాలను పరిశీలిస్తున్నాం. భవిష్యత్తులో పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి. అయితే, వ్యాపారం చేయడానికి ముందు సరిహద్దు సమస్యను తప్పనిసరిగా పరిష్కరించుకోవాలని మేము పట్టుబట్టడం లేదు. మేము పెద్ద నిబంధనలు లేదా కఠినమైన షరతులు పెట్టడం లేదు. మా అంచనాలు చాలా తక్కువగా ఉన్నాయి. కేవలం శాంతి, ప్రశాంతతను పాటించడం మాత్రమే కావాలి. సరిహద్దు సమస్య పరిష్కారం తప్ప మరేదానితోనూ ఈ 'ప్రారంభ దశ ఒప్పందాన్ని' నేను ముడిపెట్టను. వ్యాపారం లేదా మార్కెట్ యాక్సెస్ అంశాలకు సంబంధించి మేము అనుసరించే విధానాలు వేరుగా పరిగణిస్తాం."

చైనాతో ఉన్న ఆర్థికపరమైన అంశాలపై కూడా విదేశాంగ మంత్రి జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. "చైనాతో మాకు చాలా కీలకమైన ఆర్థిక సమస్యలు కూడా ఉన్నాయి. నేడు వాణిజ్య సమతుల్యతను పరిశీలిస్తే, అది పూర్తిగా చైనా వైపే మొగ్గు చూపి ఉంటోంది. ఈ అసమతుల్యత తీవ్రంగా ఒకే వైపునకే ఉంది. ప్రపంచంలోని ఇతర దేశాలతో అనేక రంగాల్లో మేము విజయవంతంగా వాణిజ్యం సాగిస్తున్నా, చైనాలో మాత్రం మాకు మార్కెట్ ప్రవేశం లభించలేదు. అక్కడ ఆయా రంగాల్లో మా వ్యాపార కార్యకలాపాలు విజయవంతం కాలేదు. మేము వారికి సమానమైన వాణిజ్య అవకాశాలను కల్పించినట్లుగా, చైనాలో మాకు అటువంటి సమాన అవకాశాలు లభించడం లేదని మేము భావిస్తున్నాం." అని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే 2020 నాటి గల్వాన్ లోయ ఘర్షణల గురించి కూడా జైశంకర్ ప్రస్తావించారు. అవి ఇరు దేశాల సంబంధాలపై ఎంత తీవ్రమైన ఒత్తిడిని కలిగించాయో గుర్తు చేశారు. "1975 నుంచి 2020 వరకు అంటే దాదాపు 45 ఏళ్ల పాటు సరిహద్దులో ఎటువంటి రక్తపాతం జరగలేదు. చివరిసారిగా 1975లో ప్రాణనష్టం జరిగింది. ఆ తర్వాత కాలంలో భారత్- చైనా సంబంధాలు మెరుగుపడ్డాయి. అనంతరం 2020లో మేము కొవిడ్ లాక్‌డౌన్ పరిస్థితుల్లో ఉన్నప్పుడు సరిహద్దులో వరుస సమస్యలు తలెత్తాయి. చివరకు అవి ఘర్షణకు దారితీసి ఇరువైపులా పలువురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. మా దృష్టిలో ఇది 1975 నుంచి కొనసాగుతున్న పరిస్థితులకు పూర్తిగా భిన్నమైన పరిణామం. సరిహద్దు ప్రాంతాల్లో శాంతికి భంగం కలిగితే అది సంబంధాలపై ప్రభావం చూపుతుంది," అని జైశంకర్? అన్నారు. శాంతిని పునరుద్ధరించే వరకు తర్వాతి కొన్నేళ్లలో ఆ పరిణామాలు స్పష్టంగా కనిపించాయని జైశంకర్ పేర్కొన్నారు.

# 'జంతర్‌మంతర్ భారత ప్రజలది'

దిల్లీలోని జంతర్?మంతర్ వద్ద నిరసన తెలిపిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కార్యకర్తలను జ్యుడీషియల్ కస్టడీకి పంపడంపై ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందించాయి. జాతీయ జెండాను ప్రదర్శించినందుకు యువతను జైలుకు పంపడమేంటని ప్రశ్నించాయి. నిరసన తెలిపే హక్కును హరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విపక్ష నేతలు విమర్శించారు. జంతర్‌మంతర్ దేశ ప్రజలదని, దాన్ని తిరిగి సాధించుకుంటామని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారిని జైల్లో పెడుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతూ త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించడం నేరం కాదని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఇలా చేసినందుకు యువతను జైలుకు పంపడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. విద్యార్థులు, యువత, జర్నలిస్టులు, ఇండియా కూటమి వేర్వేరు వేదికలపై ఉన్నప్పటికీ అందరి లక్ష్యం ఒక్కటే. రాజ్యాంగం కల్పించిన హక్కులను కోరుతూ పౌరులు చేస్తున్న ఆందోళనలన్నీ ఒకే పోరాటంలో భాగం. జంతర్‌మంతర్ భారత ప్రజలకు చెందినది. దాన్ని తిరిగి సాధించుకుంటాం. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాపాడుకోవాల్సిన అవసరం ఉంది' అని రాహుల్ గాంధీ తెలిపారు.

### ముందు ఓటు తర్వాత నిరసన హక్కు చోరీ : ఖర్గే

"ఎస్ఐఆర్ ప్రక్రియకు వెలుపల ఉన్న 13.3 కోట్ల మందిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా 'చొరబాటుదారులుగా అభివర్ణించడం వారి జాతీయతను అవమానించడమే. సుప్రీంకోర్టు నిర్ణయం ఉన్నప్పటికీ జంతర్‌మంతర్‌ను నిరసనలకు అనుమతించిన ప్రదేశాల జాబితా నుంచి తొలగించడం అంటే మొదట ఓటు చోరీ ఇప్పుడు నిరసన తెలిపే హక్కు చోరీనే అవుతుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు రక్షణ కల్పించడం ఆపాలి. యువ నిరసనకారులను జైలుకు పంపడం, ఆందోళనకారులపై పోలీసులు బలప్రయోగం చేయడం, మహిళల పట్ల దురుసుగా వ్యవహరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనుబంధంగా ఉన్నట్లు తాను పేర్కొన్న కొన్ని వర్గాలకు అధికారులు స్వేచ్ఛనిస్తున్నారు. మోదీ-షా ప్రభుత్వ విధానాలకు ప్రజలు తలవంచబోరని, బీజేపీని ప్రతి అంశంపై నిలదీస్తారు. దేశ ప్రజలు తమ గొంతు వినిపిస్తూనే ఉంటారు"

### 'మన దేశంలో మన జెండా ఎగరేయడం నేరమా?'

ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, దిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కూడా సీజేపీ కార్యకర్తలపై చర్యలను తప్పుబట్టారు. సొంత దేశంలో జాతీయ జెండాను ప్రదర్శించడం నేరమా అని ప్రశ్నించారు. పోలీసుల చర్య పూర్తిగా హాస్యాస్పదంగా ఉందని ఎక్స్‌లో వ్యాఖ్యానించారు. శివసేన (యూబీటీ) నేత ఆదిత్య ఠాక్రే కూడా సీజేపీ కార్యకర్తల అరెస్టును ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. జంతర్ మంతర్ వద్ద త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించిన యువతను జైలుకు పంపడమేంటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని తిరిగి సాధించుకునే వరకు ప్రభుత్వానికి, దేశభక్తులైన యువతకు మధ్య పోరాటం కొనసాగుతుందని వ్యాఖ్యానించారు.

### అరెస్టయిన యువతకు అండగా డీఎంకే

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ సైతం ఈ ఘటనపై స్పందించారు. ఎంతమంది నిరసనకారులను ప్రభుత్వం నిర్బంధించగలదని, ఎంతమంది యువత గొంతులను అణచివేయగలదని ప్రశ్నించారు. యువతను జైలుకు పంపే కొద్దీ రాజకీయాలతో సంబంధం లేని సాధారణ పౌరులు సైతం వీధుల్లోకి వచ్చి తమ నిరసనను వ్యక్తం చేస్తారని అన్నారు. సౌరవ్ దాస్, ఆశుతోష్‌కు అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు డీఎంకే సిద్ధంగా ఉందని తెలిపారు. నిరసనకారులపై చర్యలు ప్రజల్లో మరింత వ్యతిరేకతను పెంచుతాయని హెచ్చరించారు.

ఇదిలా ఉండగా, ఆందోళనల సమయంలో పలువురు నిరసనకారులను పోలీసులు కొట్టారని మీడియా సమావేశంలో రాహుల్ ఆరోపించారు. ప్రజల ముక్తకంఠాన్ని అణచివేయాలని చూస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కేంద్ర ప్రభుత్వాన్నిహెచ్చరించారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వీరికి కులం, మతం, లింగ భేదాలు లేవని చెప్పారు. ముక్త కంఠంతో పోరాడుతున్న వారిపై దాడులు సహించబోమని పేర్కొన్నారు. ప్రధాని మోదీ, అమిత్ షా ఈ ప్రజా గళానికి వ్యతిరేకంగా నిలబడుతున్నారని, ఆ ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని సూచించారు. దౌర్జన్యాలకు పాల్పడుతున్న పోలీసుల వీడియోలు తీసి, ఆ ఆధారాలను తమకు పంపాలని విద్యార్థులకు సూచించినట్లు వెల్లడించారు. ఈ వ్యవహారం ముగిసిన తర్వాత ఆ సాక్ష్యాధారాలతో విద్యార్థులపై చేయి చేసుకున్న వారికి శిక్ష పడేలా చేస్తామన్నారు.

### పోలీస్ స్టేషన్‌లోనూ కొట్టారని ఆరోపణ

తనపై ఓ మహిళా కానిస్టేబుల్ దాడి చేశారని ఎన్ఎస్‌యూఐ మహిళా కార్యకర్త తెలిపారు. నిరసనలో పాల్గొన్న కార్యకర్తలను పోలీసులు మూడు బస్సుల్లో ఎక్కించి అదుపులోకి తీసుకున్నారని చెప్పారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో ఐఐటీ హైదరాబాద్ ప్రతినిధి బృందం పర్యటన

మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్: 14 లక్ష్మీనగర్ కాలనీలో పర్యటించి దివ్యాంగుల ఇబ్బందులపై ఆరా.. షఫీ అహ్మద్ ఖాన్ సేవలను అభినందించిన ప్రతినిధులు కంది, హైదరాబాద్: ఐఐటీ హైదరాబాద్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు చెందిన ప్రతినిధి బృందం బుధవారం నాడు కంది గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీని సందర్శించింది. ఈ సందర్భంగా కాలనీలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించడంతో పాటు, వారి సంక్షేమం, జీవనోపాధి, ప్రభుత్వ పథకాల అమలు, అవసరమైన సహాయక ఉపకరణాల అందజేత వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించుకునే దిశగా పర్యటించింది. కాలనీ ఏర్పడిన 2003 సంవత్సరం నుంచి అంతర్గత రహదారులు సరిగా లేకపోవడంతో స్థానికులు, ముఖ్యంగా దివ్యాంగులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తొలగించేందుకు గ్రామపంచాయతీ సర్పంచ్ చిన్న సాయి శ్రీరామ్ లక్ష్మీ నగర్ కాలనీ పంచాయతీ సభ్యులు మహమ్మద్ గౌస్ తయ్యబులను ప్రతినిధి బృందం అభినందించింది? స్థానిక గ్రామపంచాయతీ దృష్టి సాధించి రహదారులపై పిచ్చి మొక్కలు, అక్రమ నిర్మాణాలు వంటి అడ్డంకులను తొలగించి వీల్‌చైర్లు ఉపయోగించే దివ్యాంగులు స్వేచ్ఛగా కదలే పరిస్థితి ఏర్పాటు చేయడం పట్ల గ్రామపంచాయతీ చొరవను అభినందించింది. ఈ సందర్భంగా కాలనీలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించడంతో పాటు, వారి సంక్షేమం, జీవనోపాధి, ప్రభుత్వ పథకాల అమలు, అవసరమైన సహాయక ఉపకరణాల అందజేత వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించుకునే దిశగా పర్యటన కొనసాగింది. అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా దివ్యాంగులకు, కాలనీవాసులకు సులభమైన రాకపోకలు సాధ్యమయ్యాయనిని ప్రతినిధి బృందానికి ూజ×ూూ రాష్ట్ర అధ్యక్షులు ఎండి షఫీ అహ్మద్ ఖాన్ వివరించారు దివ్యాంగుల సంక్షేమ కృషిపై చర్చ ఈ పర్యటనలో భాగంగా వెన్నెముక గాయాల కారణంగా వైకల్యానికి గురైన వ్యక్తుల సంఘం (ూజ×ూూ) రాష్ట్ర అధ్యక్షులు షఫీ అహ్మద్ ఖాన్ నివాసాన్ని ప్రతినిధి బృందం సందర్శించి, ఆయనతో ప్రత్యేకంగా చర్చించింది. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేస్తున్న కృషి, వారికి అవసరమైన సహాయక ఉపకరణాలు అందించేందుకు చేస్తున్న ప్రయత్నాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా అందిస్తున్న సహకారం గురించి వివరాలు తెలుసుకుంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (జూ=) కార్యక్రమాల ద్వారా కార్పొరేట్ సంస్థల సహకారంతో తీవ్రమైన వైకల్యం కలిగిన వ్యక్తులకు న్యూమోషన్ ఎలక్ట్రానిక్ పరికరమైన నియో బోల్ట్ కం ఫ్లై వంటి సహాయక సాంకేతిక ఉపకరణాలు అందించే ప్రయత్నాల గురించి చర్చించారు. మంచానికే పరిమితమైన దివ్యాంగులను తిరిగి సమాజంలో చురుకైన భాగస్వాములుగా తీర్చిదిద్దడం, వారికి జీవనోపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాల్లో షఫీ అహ్మద్ ఖాన్ చేస్తున్న సేవలను ప్రతినిధి బృందం తెలుసుకుంది. దివ్యాంగుల హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన దివ్యాంగుల హక్కులకు సంబంధించిన చట్టాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సహాయక ఉపకరణాల పంపిణీ, ఉపాధి అవకాశాలు, సమాజంలో సమాన భాగస్వామ్యం వంటి అంశాలపై కూడా చర్చ జరిగింది. దివ్యాంగుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, వారి అవసరాలను గుర్తించడం, పరిష్కార మార్గాలను అన్వేషించడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సుజుకి మోటార్ కార్పొరేషన్ మేనేజర్ డమియో, ఎగ్జిక్యూటివ్ మేనేజర్ మకినో, సుజుకి స్కిల్ డెవలప్మెంట్ ఇన్నోవేషన్ సెంటర్ ఐఐటి హైదరాబాద్ ప్రతినిధులు తకానో, రఘువంషి లతోపాటు స్థానిక దివ్యాంగుల ప్రతినిధులు వెంకటేశం, ఎస్. డేవిడ్, నరసింహులు, మల్లమ్మ తదితరులు తమ సమస్యలను, అనుభవాలను ప్రతినిధి బృందంతో పంచుకున్నారు. దివ్యాంగుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వారికి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు, సహకార అవకాశాలను ఈ ప్రతినిధి బృందం గుర్తించింది.



## అన్న ప్రసాదం ఆహ్వాన పత్రికను పేపర్ ప్రకటనకు రిలీజ్ చేసిన లెనిన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ.

మహాను న్యూస్ అక్టోబర్ 14 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.

కుత్బుల్లాపూర్:-- నియోజకవర్గం లోని లెనిన్ నగర్ బస్తీ నందు దేవీ నవరాత్రులు పురస్కరించుకొని అన్న ప్రసాద కార్యక్రమము నిర్వహించుచున్నారు వేదిక దుర్గమ్మ పోచమ్మ దేవాలయం వద్ద 15--10--026, ఒంటిగంటకు స్వాగతం పలుకుతున్న అధ్యక్ష ప్రధాన కార్యదర్శి పింగళి రాజారెడ్డి, సాయి మరియు కమిటీ వారు, శ్రేయోభిలాషి వారు.




## కంది మండల్ చేర్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు



మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్: 14 కంది మండలం, చేర్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. మండల, కమిటీ మరియు గ్రామ కార్యకర్తల సమక్షంలో ఈ నూతన కమిటీని ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గ్రామ అధ్యక్షులుగా మాధ వెంకటేష్, జనరల్ సెక్రటరీ గా జప్త. మహేష్ ను నియమిచ్చారు, ఈ కారిక్రమములో కాంగ్రెస్ పార్టీ కంది మండల్ అధ్యక్షులు కలివేముల మొగులయ్య గారు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘు గౌడ్ గారు జూలకంటి ఆంజనేయులు గారు కానిస్టేషన్ కన్వీనర్ సంగారెడ్డి, మహేష్ గౌడ్ (వర్కింగ్ ప్రెసిడెంట్), మల్లికార్జున్ (జనరల్ సెక్రటరీ), సాయిబాబా ప్రభు గౌడ్ (వైస్ ప్రెసిడెంట్లు), రేఖ వెంకట్ రెడ్డి (గ్రామ సర్పంచ్) మరియు పలువురు పార్టీ ముఖ్య కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని కమిటీని ఏకగ్రీవం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కేవలం రాజకీయ పరమైన కార్యక్రమాలే కాకుండా, రాబోయే రోజుల్లో కరువు, తీవ్ర వాతావరణ పరిస్థితులు మరియు ఇతర సామాజిక అంశాలపై కూడా పార్టీ పరంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ద్వారా భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదగడానికి ఇది చక్కటి అవకాశం అని వారు తెలియజేశారు ప్రభుత్వం చేపడుతున్న పలు అభిరుద్ధి సంక్షేమ కారిక్రమాలను ప్రజలోకి తీసుకెళ్లని సూచిచారు.